

# సెంటిమెంటల్ ఫూల్స్

- సత్యవాడ శాంతిప్రియ

ఉగాది పోటీలో ఎంపికైన కథ

"ఎవరైతే సుఖాలకూ సంతోషాలకూ పొంగిపోకుండా, బాధలకూ కష్టాలకూ కృంగిపోకుండా, భయ, కోప, రాగ, ద్వేషాలను విడనాడి, అన్నిటినీ సమంగా స్వీకరించగలడో అతడే స్థితప్రజ్ఞుడు."

భగవద్గీత పారాయణం పూర్తిచేసి, పుస్తకాన్ని దేవుని మందిరం దగ్గర పెట్టి నమస్కరిస్తూ అనుకున్నాను, "అసలు అలాంటివాళ్ళు ఈ లోకంలో ఎక్కడైనా ఉంటారా?

మహాత్ములూ, యోగులూ అయినవాళ్ళు మాత్రమే అలా ఉండగలరేమో. మామూలు వాళ్ళకి అలా ఉండగలగడం ఎలా కుదురుతుంది?"

నేను ప్రతిరోజూ భగవద్గీతలోని కొన్ని అధ్యాయాలైనా తప్పకుండా పారాయణం చెయ్యాలని నిర్ణయించుకుని ఆరు నెలలయ్యింది. నేను రిటైరైన మర్నాటినుంచే ఈ నిర్ణయం తీసుకున్నాను. అలాగే ఇవ్వాళ కూడా పారాయణ పూర్తిచేశాను. కానీ, భగవద్గీత చదివిన ప్రతిసారీ నాకు ఆశ్చర్యంగానే వుంటుంది.

నేను రిటైరైనప్పుడు నేను ఎంతో కాలంగా పనిచేస్తున్న ఆఫీసుని వెదిలెయ్యవలసి రావడంవల్ల నేను ఎంత బాధపడ్డానో, చివరికి కళ్ళ నీళ్ళు కూడా పెట్టుకున్నాను. నన్ను చూసి మా కొలీగ్స్ అందరూ కూడా చాలా బాధపడ్డారు. ఆఫీసంటే ఒక అనుబంధం ఏర్పడిపోయింది. దీన్నే భగవద్గీత పరి భాషలో రాగం అనవచ్చునేమో.

అమ్మాయి పెళ్ళి కుదిరినప్పుడూ, అబ్బాయికి ఉద్యోగం వచ్చినప్పుడు, నాకు ప్రమోషన్ వచ్చినప్పుడూ, ఎంత సంతోషపడి పోయాను. అంతెందుకు, రోజూ నా మనవరాలు రమ్యని సాయంత్రం పార్కుకు తీసుకువెళ్ళి ఆడించినప్పుడు కలిగే ఆనందాన్ని నేను వదులుకోగలనా? మా అమ్మాయి, అల్లుడూ దగ్గరలోనే ఇల్లు తీసుకుని వుంటున్నారు. మా అమ్మాయి ప్రతి రోజూ సాయంత్రం నా మనవరాలిని నా దగ్గర కాసేపు వదిలేసి వెళ్తుంది.

నేనూ, మా ఆవిడా ఆ పిల్లని ఆడిస్తాం. ఏదైనా కారణంవల్ల ఒక్క రోజు తను రాకపోయినా నాకు తోచదు. ఇలాంటి విషయాలవల్ల కలిగే ఆనందాన్ని వదులుకోవడమే?

ఇంక భయం విషయానికొస్తే, కాస్త జబ్బు చేస్తే చచ్చిపోతామేమోనని భయం, మనం మనకిష్టమైనట్టుగా ప్రవర్తిస్తే పక్కవాళ్ళు ఏమైనా అనుకుంటారేమోనని భయం, కొన్ని విషయాల్లో మన పరువు పోతుందేమో అని భయం.

కోపం మాత్రం తక్కువేవిటి? కూరలో ఉప్పెక్కువైతే కోపం. కాస్త ఉప్పు తక్కువైనా కోపమే. మనని పక్క వాళ్ళు నిర్లక్ష్యం చేస్తున్నారనిపిస్తే కోపం తక్కున వచ్చేస్తుంది. "మీకు కోపం వస్తే మాత్రం ముక్కు మీదే సుమండీ" అంటూ వుంటుంది మా ఆవిడ.

ప్రపంచంలో అవినీతి పెరిగిపోతోంది. ప్రతివాడూ మనని తొక్కేసి మన మీద నించీ పైకి వెళ్ళిపోవాలని ప్రయత్నించేవాడే. పరోపకారాన్ని మర్చిపోయి, ఆ స్థానంలో ద్వేషాన్ని పెంచుకుంటున్నాం, లంచం ఇవ్వకుండా, తీసుకోకుండా కాస్తఅయినా నీతిగా బతుకుదామంటే వీల్లేకుండా చేస్తున్న ఈ లోకంమీద ద్వేషం. మనం అణకదొక్కబడుతున్నామన్న నిస్సహాయతలో నించీ పుట్టే ద్వేషం.

"హలో అన్నయ్యా! ఎలా ఉన్నావ్?"అన్న పలకరింపుతో నా ఆలోచనలతో పరధ్యానంగా ఉన్న నేను ఉలిక్కిపడ్డాను.

అప్పుడే లోపలికొస్తున్నారు మా తమ్ముడూ, మరదలూ చేతితో సామానుతో.

"ఏరా విజయ్! ఏవిటి ఈ సర్‌ప్రయిజ్? అమెరికా నుంచేనా రావడం?" అని ఆప్యాయంగా పలకరిస్తూ ఎదురెళ్ళాను.

"కాదన్నయ్యా. అమెరికానుంచి ముందుగా ముంబై వెళ్ళాం. అక్కడ మా ఆవిడ వైపు చుట్టాల పెళ్ళి ఒకటుంటేనూ, అది అటెండయి ట్రెయిన్‌లో ఇప్పుడే హైదరాబాద్ వచ్చాం."

"నాకో ఫోన్ కొడితే రైల్వేస్టేషన్‌కొచ్చి రిసీవ్ చేసుకునేవాడ్ని కదరా," అంటూనే వాళ్ళ చేతుల్లోనించీ కొంత సామాను అందుకుని గెస్ట్ రూములో పెట్టాను. వాళ్ళు నన్ను అనుసరించారు. ఇంతలో మా ఆవిడ కూడా వచ్చి వాళ్ళని పలకరించింది. బాబాయి, పిన్నీ వచ్చారని తెలిసి మా అమ్మాయి కూడా వాళ్ళాయన్నీ, పాపనీ తీసుకొచ్చి కాసేపు వాళ్ళతో మాట్లాడి వెళ్ళింది. కాఫీ, టిఫిన్లు అయ్యాక తీరిగ్గా కూర్చుని కబుర్లలో పడ్డాం.

"ఏమిటి విజయ్ అక్కడి విశేషాలు? మీ అమ్మాయి సుజిత, మీ అబ్బాయి వికాస్ ఎలా ఉన్నారు? వాళ్ళని కూడా తీసుకురాకపోయారా? చూసి నాలుగైదేళ్ళయిపోయింది" అన్నాను.

"వాళ్ళకెక్కడ కుదురుతుందన్నయ్యా? సుజాత డల్లాస్‌లో ఉంటుంది. తనిప్పుడు ఎమ్మెస్ చేస్తోంది కద.

వికాస్ డాక్టర్‌గా ఈమధ్యనే ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. తను బోస్టన్‌లో ఉంటున్నాడు. మేముండే చోటికి వాళ్ళిద్దరి ఊళ్ళూ చాలా దూరం. మేమే వాళ్ళని ఏ ఆర్నెల్లకోసారో కలవడం కుదురుతుందేమో, మేం వాళ్ళ దగ్గరికి వెళ్ళినా, వాళ్ళకి మాతో గడపడానికి టైమెక్కడుంటుంది చెప్పు" అన్నాడు విజయ్.

"అదేవిట్రా అలా అంటావ్? అంత దూరంలో పిల్లలుంటే వాళ్ళు లేకుండా మీకు ఎలా తోస్తుంది? మీకు మాత్రం వాళ్ళతో గడపాలనుండదా? ఆ ప్రాక్టీసేదో మీ దగ్గరే పెట్టుకోవచ్చుగా. మా అబ్బాయికి ఈమధ్యనే ఉద్యోగం వచ్చింది. ట్రెయినింగ్

"వాళ్ళకెక్కడ కుదురుతుందన్నయ్యా? సుజాత డల్లాస్‌లో ఉంటుంది. తనిప్పుడు ఎమ్మెస్ చేస్తోంది కద. వికాస్ డాక్టర్‌గా ఈమధ్యనే ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. తను బోస్టన్‌లో ఉంటున్నాడు. మేముండే చోటికి వాళ్ళిద్దరి ఊళ్ళూ చాలా దూరం. మేమే వాళ్ళని ఏ ఆర్నెల్లకోసారో కలవడం కుదురుతుందేమో, మేం వాళ్ళ దగ్గరికి వెళ్ళినా, వాళ్ళకి మాతో గడపడానికి టైమెక్కడుంటుంది చెప్పు"

కోసం బెంగుళూరు వెళ్ళాడు. ఉద్యోగం మాత్రం ఇక్కడే. నెల రోజుల్లో వచ్చేస్తాడు. ఆ సాఫ్ట్‌వేర్ కంపెనీ మెయిన్ ఆఫీసు బెంగుళూరులో ఉంది. ఇక్కడి బ్రాంచ్ ఆఫీస్ వాళ్ళు వాడ్ని అక్కడికి పంపించారు. కానీ, ఈ నెలరోజులూ వాడ్ని వదిలి వుండాలంటేనే మాకు కష్టంగా ఉంది'' అన్నాను.

''ఏమో అన్నయ్యా! అక్కడి పిల్లలు తల్లిదండ్రులతో ఉండడానికి ఇష్టపడరు. దూరంగా ఉండడానికే ఇష్టపడతారు. వాళ్ళకి ప్రైవసీ అదీ అవసరం. అయినా ఈ సెంటిమెంట్స్, ఎటాచ్‌మెంట్స్ పెట్టుకుంటే కష్టం. మాకలాంటివేవీ ఉండవు''అని విజయ్ చెప్తున్న విషయం విని స్థాణువులా నిలబడిపోయాను. రిసీవర్ చేత్తో పట్టుకుని ఉండిపోయిన నన్ను కుదిపి ''ఏమయిందండీ?'' అంటున్న మా ఆవిడ్ని చూస్తూ చెప్పాను.

''మా కృష్ణవేణక్కయ్య పోయిందిటే.''

రిసీవర్ పెట్టేసి విజయ్ వాళ్ళతో కూడా అదే విషయం చెప్పాను, నోట్లోనుంచి అతి కష్టంమీద మాట పెగుల్చుకుని, ''అలాగా? ఎప్పుడు పోయిందిట? బ్యాడ్‌లక్. హార్ట్ ఎటాక్ లాంటిదేమయినా వచ్చిందా?'' అని అతి మామూలుగా అడుగుతున్న విజయ్‌ని చూసి నిర్ఘాంతపోయాను.

''మన కృష్ణవేణక్కయ్య రా! మన పక్కింట్లో ఉండే వాళ్ళు. చిన్నప్పుడు మనం బీదరికంతో మగ్గుతున్నప్పుడు, వాళ్ళు కాస్త ఉన్నవాళ్ళు కావడంతో, వాళ్ళింటికి పిల్చి తనతోపాటు మనకి కూడా అన్నం పెట్టేసి. బట్టలు కొనిచ్చేది. మనం పెద్దవాళ్ళయ్యాక, ఈ స్థితికి వచ్చాక కూడా మన పెళ్ళిళ్ళూ అవీ దగ్గరుండి జరిపించింది. మనింట్లో ఏ ఫంక్షన్ అయినా తను తప్పకుండా వచ్చేది. మనకి ఏ దుఃఖమొచ్చినా సొంత అక్కలా ఆదుకునేది కదరా, ఆవిడ పోయిందంటే నాకు దుఃఖం ఆగడం లేదురా'' అన్నాను ఏడుస్తూ.

''అదేవిటన్నయ్యా, అలా చిన్న పిల్లాడిలా ఏడుస్తావ్? ఓల్డ్ ఏజ్ వచ్చాక చనిపోక ఎప్పటికీ బతికే ఉండిపోరు కదా, బీ ప్రాక్టికల్ అన్నయ్యా'' అని ఎంతో క్యాజువల్‌గా ఓదార్చాడు విజయ్. కానీ తన మొహంలో మాత్రం నాకు లేశప్రాయంగానైనా బాధ కనిపించలేదు. నేనూ, మా ఆవిడా వెళ్ళి కృష్ణవేణక్కయ్యని ఆఖరిసారిగా చూశొచ్చాం.

విజయ్ వాళ్ళకి ఆ రోజే ఢిల్లీ వెళ్ళే ఫ్లయిట్‌కి టిక్కెట్లు రిజర్వ్ అయి ఉండడంతో వాళ్ళు మాతో తనని చూడడానికి రాలేదు. ఢిల్లీ, ఆగ్రా, జైపూర్ అవన్నీ చూసే ప్రోగ్రామ్ వాళ్ళకి ఉండడంవల్ల ఆవిడ దశ దిన కర్మకి కూడా వాళ్ళు ఇక్కడ లేరు.

పదిహేనురోజుల టూర్ ముగించుకుని ఆ రోజు ఉదయం మళ్ళీ మా ఇంటికి వచ్చారు విజయ్, వాళ్ళావిడ కుసుమ. మా ఆవిడ విజయ్‌కిష్టమని పూర్ణం బూరెలు చేసింది. కొబ్బరి పచ్చడీ, సాంబారూ, టమాటో పప్పు, పాయసం చేసి, అప్పడాలూ వడియాలూ వేయించి, అన్నీ రెడీ చేసి భోజనానికి పిలిచింది.



"చూడు గాయత్రీ! రాగ, కోప, భయ, ద్వేషాలను జయించి, సుఖ దుఃఖాలను సమానంగా చూసే వాడే స్థితప్రజ్ఞుడని భగవద్గీతలో ఉంది. అలాంటివాళ్ళు ఎక్కడైనా ఉంటారా అనుకున్నాను. కానీ, మన ప్రియమైన ఎన్ఆర్ఐలని చూశావుగా. వాళ్ళు మహాత్ములో, యోగులో, భ్రష్టయోగులో నాకు తెలీదు. కానీ, వాళ్ళు అన్నింటినీ జయించగలిగారు. దేనికీ చలించరు. సంతోషమొచ్చినా, దుఃఖమొచ్చినా ఒకేలా ఫీలింగ్ లెస్‌గా వుండగలరు.

''వస్తున్నా గాయత్రీ! విజయ్ వాళ్ళని కూడా పిల్చుకొస్తానుండు,'' అంటూ వాళ్ళ రూమ్‌కి వెళ్ళి చూస్తే వాళ్ళు లేరు. బైటికేమైనా వెళ్ళారేమో, వచ్చేస్తారులే అని నేనూ, మా ఆవిడా మూడుగంటల వరకూ భోంచేయకుండా వెయిట్ చేశాం. అప్పుడింక లాభంలేదని భోజనం చెయ్యడం మొదలుపెట్టాం. అప్పుడే లోపలికొచ్చారు విజయ్, కుసుమ.

''అదేమిటండీ, అంత లేట్‌గా భోంచేస్తున్నారు'' అని అడిగింది కుసుమ.

''ఎక్కడికెళ్ళారు విజయ్? చెప్పకుండా వెళ్ళిపోయారేం? ఇప్పటివరకూ మీకోసమే వెయిట్ చేశాం'' అన్నాను కోపాన్ని అణుచుకుంటూ.

''స్టార్ హోటల్లో మా పాత ఫ్రెండ్స్ అందరూ కలిసి మేం అమెరికానుంచి వచ్చిన సందర్భంగా లంచ్ ఎరేంజ్ చేశారట. పొద్దున ఫోన్ చేసి చెప్పారు. వెంటనే వెళ్ళిపోయాం''అని చాలా నిర్మొహమాటంగా చెప్పాడు విజయ్.

వాడి మొహంలో, 'అయ్యో వీళ్ళిద్దరూ మాకోసం ఎదురుచూశారే' అన్న భావం నాకు ఏ కోశానా కనిపించలేదు.

ఇంట్లో దిగిన అతిథులతో, ''మీరు ఇవ్వాళ మా ఇంట్లోనే తింటున్నారుగా, మీకు వండమంటారా?''అని అడగడం మన సంప్రదాయం కాదు, కనుక మా ఆవిడ మర్నాడు వాళ్ళిద్దరికీ కూడా వంట చేసింది. కానీ స్పెషల్స్ ఏమీ చెయ్యలేదు. ఆరోజు వాళ్ళిద్దరూ మా ఇంట్లోనే తిన్నారు. కూరలేం పెద్ద రుచిగా కుదరలేదు. అయినా మామూలుగానే తినేశారు. ఒకటి మాత్రం బాగా గమనించాను. బాగున్నా బాగాలేకపోయినా ఒక్కలాగే తింటారు. వంట బావుందన్న మెచ్చుకోలూ ఉండదు. బాగాలేదన్న ఏవగింపూ ఉండదు.

రేపే వాళ్ళ ప్రయాణం. తెల్లవారుఝామున టాక్సీలో వాళ్ళని ఎయిర్‌పోర్ట్‌లో డ్రాప్‌చేసి సెండాఫ్ ఇచ్చి ఇంటికి వచ్చేటప్పటికి తెల్లవారుతోంది. రోజూలాగానే భగవద్గీత పారాయణం పూర్తిచేశాను. అప్పుడు చెప్పాను మా ఆవిడకి, ఉద్వేగంగా.

''చూడు గాయత్రీ! రాగ, కోప, భయ, ద్వేషాలను జయించి, సుఖ దుఃఖాలను సమానంగా చూసే వాడే స్థితప్రజ్ఞుడని భగవద్గీతలో ఉంది. అలాంటివాళ్ళు ఎక్కడైనా ఉంటారా అనుకున్నాను. కానీ, మన ప్రియమైన ఎన్ఆర్ఐలని చూశావుగా. వాళ్ళు మహాత్ములో, యోగులో, భ్రష్టయోగులో నాకు తెలీదు. కానీ, వాళ్ళు అన్నింటినీ జయించగలిగారు. దేనికీ చలించరు. సంతోషమొచ్చినా, దుఃఖమొచ్చినా ఒకేలా ఫీలింగ్ లెస్‌గా వుండగలరు.

కానీ, వాళ్ళలో ఒకే ఒక బలహీనత, అది డాలర్లమీద వ్యామోహం, డాలర్లు సంపాదించాలనే తాపత్రయం. ఈ ఒక్క లక్షణం లేకపోతే వాళ్ళు నిజంగా స్థితప్రజ్ఞులు, నిమిత్తమాత్రులే.

కానీ, మనం మాత్రం డబ్బుకంటే ఎన్నో విషయాలకి ప్రాధాన్యతనిస్తాం. దేన్నీ జయించలేం. మనం ఎప్పటికీ ఇంతే. జస్ట్ సెంటిమెంటల్ ఫూల్స్.

★

# ఖండాలు కదుల్తున్నాయా?

శాస్త్రజ్ఞులు చెప్తున్న ప్రకారం 20 కోట్ల సంవత్సరాల క్రితం ఆస్ట్రేలియా, ఐరోపా, ఆఫ్రికా ఖండాలు ఒకేచోట ఉన్నాయట. క్రమేపీ దూరం జరిగాయట.

చిత్రమేమీ కాదు. నేటికీ ఖండాలు కదులుతూనే ఉన్నాయి. భారత ఖండం కూడా కదిలే ఖండాలలో ఒకటని శాస్త్రవేత్తలు అంటున్నారు.

భూమి పుట్టిన సమయంలో అదొక అగ్ని గోళం. క్రమక్రమంగా భూమిపై పొర ఉష్ణోగ్రత చల్లబడి ఘనీభవించింది.

కానీ భూమిలోపలి పొరల్లోని వేడి శిలా ద్రవం అలా ఉంటూనే ఉంటోంది. అంటే శిలా ద్రవంపై తేలియాడుతున్నామన్న మాట. భూమిపై




పొర గూడా అతి సాంద్ర శిలాద్రవమే.

45నుండి 56 కిలోమీటర్ల మందంగల భూమిపై పొర అడుగున ఉండేదంతా శిలా ద్రవమేనన్నమాట.

భూఖండాలు ఇలా కదిలేటప్పుడు ఒక్కోసారి కాల వాహినిలో రెండు భాగాలు ఢీకొంటాయి. ఢీకొన్న ప్రాంతంలో భూమి పొరలు ముడతలు పడ్తాయి. అవే మహాపర్వతాలుగా ఏర్పడతాయి.

మన హిమాలయ పర్వత పంక్తుల్లో ఇప్పటికీ సముద్ర జీవుల అవశేషాలు, ఆల్చిప్పలు, శంఖులు, గవ్వలు కన్పిస్తాయి. ఒకప్పుడు హిమాలయాలు కూడా ఓ మహా సముద్రమే.

భూఖండాల కదలికలవల్లనే అగ్నిపర్వతాలు, భూకంపాలు ఏర్పడుతున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న సముద్రంలోని దీవులు కూడా అలా ఏర్పడ్డవే.

- దానం శివప్రసాదరావు